సి.ఐ చిరునవ్వు నవ్వి.... "ఒకవేళ ఎవరైనా ఇవ్పటికే వంపించేస్తే ఆ నంగతి చెప్పండి... అన్ని వత్రికల్లోనూ మన ఫ్రండ్సున్నారు... మానేజ్జేను కుంటాం..." అన్నాడు.

పెద్ద పెద్ద దినవత్రికల్లో వని చేసి 'కారణాంత రాలవల్ల' ప్రస్తుతం చిన్న వత్రికలో వనిచేస్తున్న వృద్ధుడూ, ఆ ప్రాంతవు యువ జర్నలిస్టులకు గురువూ అయిన గణవతిరావు వకవక నవ్వేడు —

"లేదండీ... వార్త నేను ఇంకా రాయనే లేదు..."

"మీరు నరేనండీ.... వీళ్ళెవరైనా..."

"ఈ కుర్రవెధవల్లో నగంమందికి రాయడమేరాదు. ఏ వార్త అయినా నేను రాస్తే ఈళ్ళందరు నకళ్ళు దీనుకు వంవుతారు... మీకు ఇంతవరకూ తెలీక పోతే ఇవుడైనా తెల్సుకోండి..."

"ఏవండోయ్... రాయడం రాదంటే వార్తలు మాత్రమే రాయడం రాదని న్పష్టంగా చెప్పండి... అనలుకే రాయడం, చదవడం రాదనుకుంటే మాకు నామర్దా... రాయడం రానోడు జర్నలిస్టు ఎలాగైనాడని సి.ఐగోరు మళ్ళీ వందరైపోగల్రు." 'నువార్త' నుబ్బరాజు కంగారువడ్డాడు.

"నాకు అన్నీ తెలుసునండీ... దేనికీ ఆశ్చర్యపోను... ఆ వార్త మీ వత్రికల్లో రాకపోతే నాకు అదే వదివేలు... హెడ్డాఫీసుల్లోనే వార్తలు రాయడం రానివాళ్ళు అనేకమంది హాయిగా బతికేస్తున్నారు... జీతాలైనా నరిగ్గా అందని స్ట్రింగర్లూ, కంట్రిబ్యూటర్లూ ఎలాగుంటే ఏటొచ్చింది?"

## 12

కుట్రకేసులకు నంబంధించిన కాగితాలూ, కేను వివరాలూ సెషన్సు కోర్టుకు వంపించి, అన్ని కేసుల్లోను తననూ సాక్షిగా పేర్కొన్నారు కాబట్టి వాటిని వరిశీలించి, కాగ్నిజెన్స్ ఉన్నదా లేదా అని నిర్ధారించడం తనకు నముచితం కాదని భావిస్తున్నాననీ, ఏలినవారు తగు నిర్ణయం తీసుకొని వాటిని వేరే మాజిస్ట్రేటు వరిశీలనార్థం వంవవచ్చునని గంగాధరం రాశాడు.

వారం రోజుల తర్వాత సెషన్సు కోర్టు నుంచి అతనికి పిలుపొచ్చింది. సోమవారంనాడు వదిగంటలకు తన నముఖాన ఉండాలని సెషన్సు జడ్జి ఆదేశించాడు.

"భూమి ఒకవేళ బల్లపరుపుగా ఉన్నా కూడా పోలీసువారు దాన్ని తమ చేతుల్లోకి తీసుకుని పిండిలాగ నలిపి, గుండ్రంగా చేయ గలరని నేను నమ్ముతాను..."

## 13

"ఈ నేరాల్ని వరిగణనలోకి తీసుకోవాలో లేదో నేనే న్వయంగా వరిశీలిస్తాను..."

"యస్ మిలార్డ్." గంగాధరం తల ఊపాడు. ఓ అరగంటసేవు సెషన్స్ జడ్జి ఆ కాగితాల్ని చూసి —

గంగాధరాన్ని దగ్గరకు రమ్మని పిలిచాడు. పిలిచి—

"ఒకవేళ కుట్ర కేసంటూ పెడితే నీమీదే పెట్టాలని నాకు అనిపిస్తున్నాదయ్యా" అన్నాడు మంటగా.

గంగాధరానికి గొంతు పెగల్లేదు. అలమంద కుట్రకేసులో మాజిస్ట్రేటుగా అతనిచ్చిన తీర్పు ప్రతి కుట్రకేసులోనూ పోలీసులు ముఖ్యమైన వత్రంగా వాడుకున్నారు. సెషన్సు జడ్జి ఆ కాగితాలు ఓసారి వరీక్షగా చదివి —

"ఒక న్యాయాధికారిగా నీ వరిధులు, వరిమితులూ ఏమిటో తెలియ కుండా ఇలా ఎంతకాలం నుంచీ ఉద్యోగం చేస్తున్నావు" అని గద్దించాడు.

గంగాధరం ఏమీ అనలేకపోయాడు.

"కేను వివరాలు చూడాలి, సాక్ష్యాలు చూడాలి, పోలీను అభియోగాలు చూడాలి, అంతేనా? ఇంకా ఏమైనా చూడాలా?" జడ్జి మళ్ళీ గద్దించి అడిగాడు.

"యస్ మిలార్డ్‌షిప్."

"మరి నువు ఆ వరిధిని దాటి జీవితం వైపు ఎందుకు తొంగి చూశావు?"

గంగాధరం దగ్గిర నమాధానం లేదు.

"నో...యూ హేవ్ ఎక్సీడెడ్ యువర్ లిమిట్స్..." చూవుడువేలు ఆడిస్తూ కోవంగా చెప్పేడు సెషన్స్ జడ్జి.

పోలీసులు కేను పెట్టారు... కేను వివరాలన్నీ రాశారు... సాక్షులున్నారు... కొట్లాట జరిగింది... ఇరువక్షాలవారిపైనా పోలీసులు నేరారోవణలు చేశారు... అవునా కాదా?"

"యస్ మిలార్డ్."

"యస్! మరి అటువంటప్పుడు జీవితం ఎలాగుందో, ప్రజలెలాగున్నారో, భూమి ఎలాగుందో నీకెందుకు? అటువంటి విషయాలతో కోర్టువారి నమయాన్ని పోలీసువారి నమయాన్నీ ప్రభుత్వమువారి స్టేషనరీని ఎందుకు వృథా చేయవలసి వచ్చింది?"

గంగాధరం దగ్గిర ఈసారి అనలు నమాధానం లేదు. కోర్టంతా కలయచూశాడు. జామి నర్కిల్ ఇన్స్‌పెక్టర్ మందస్మిత వదనంతో హాలులో ఒక కుర్చీలో వినయంగానే కూర్చుని ఉన్నాడు.


"ప్రజా జీవితం పోలీసువారి చేతుల్లో నుఖంగా, శాంతంగా, చల్లగా ఉందని, భూమి ఒకవేళ బల్లవరువుగా ఉన్నా కూడా పోలీసువారు దాన్ని తమ చేతుల్లోకి తీసుకుని పిండిలాగ నలిపి, గుండ్రంగా చేయగలరనీ నేను నమ్ముతాను... మున్సఫ్ మాజిస్ట్రేటుగా నీ నమ్మకం కన్నా సెషన్స్ జడ్జిగా నా నమ్మకానికి ఎక్కువ విలువుంటుందిగదా. అప్పుడేమంటావు?"

జామి నర్కిల్ ఇన్స్‌పెక్టర్ నంతోషంగా చప్పట్లు కొట్టి "ఒన్స్‌మోర్" అని అరిచాడు.

సెషన్స్ జడ్జిగారు ఆ ప్రార్థనను మన్నించి ఆ మాటలు మరోసారి అదే స్థాయిలో అన్నారు. గంగాధరం బిత్తరపోయాడు.

"ఇంకెప్పుడూ ఇలాగ పిచ్చి పిచ్చిగా వరిధులు దాటకూడదని హెచ్చరిక చేస్తున్నాను. జీవితం వైపు తొంగిచూసినట్టుగాని, ఆఖరికి దొంగచూవు చూసి నట్టుగానీ తెలిసిందా నీ పిలక కత్తిరించేస్తాను. ఏకంగ వట్టుకు తన్నేస్తాను. తెలిసిందా?" సెషన్సు జడ్జి అడిగాడు. గంగాధరం తల ఊపాడు.

"కేసులు వరిష్కరించు, అదీ నీ వని. జీవితాన్ని వరిష్కరించే బాధ్యత మనది కాదు..." అని గంగాధరానికి హితబోధ చేసి సెషన్స్ జడ్జిగారు కుట్రకేసుల కట్ట అందుకున్నాడు.



జామి సి.ఐ తటాలున లేచి, "మైలార్డ్.. ఆ కుట్ర కేసులన్నీ మేం ఉవసంహరించుకుంటున్నాం సార్... మేజిస్ట్రేటుగారికి తమరు చేసిన హితబోధలో మా పోలీసుల శక్తిసామర్థ్యాలు ఏపాటివో చెవుతూ, ఆ నంగతి తమరు మాకు కూడా గుర్తు చేశారు. భూమినే అవనరమైన రీతిలోకి మలచగలిగిన మాకు అలమంద గ్రామస్థులు ఒక లెక్కకాదు. వాళ్ళ నంగతి మేం మామూలు స్థాయిలోనే చూసుకోగలం.... తమ విలువైన కాలాన్ని వేస్ట్ చేయదలచుకోలేదు..." అన్నాడు.

సెషన్సు జడ్జి చిరునవ్వు నవ్వేడు.

---

[అప్తమిత్రుడు శ్రీ నందిగం కృష్ణారావు (సాక్షి)కి ప్రేమగా దీన్ని అంకితం చేస్తున్నాను].